విద్యార్థులకు ఉచిత సమ్మర్ క్యాంప్

ఎర్రగడ్డ, మే 3(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు ఉచిత సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు ప్రముఖ సంఘ సేవకులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఫ్రీ బేసిక్ అథ్లెటిక్ కోచింగ్ ఆధ్వర్యంలో మే 31వ తేదీ వరకు ఈ సమ్మర్ క్యాంపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు వేసవి సెలవుల్లో క్రీడలపై ఆసక్తిని పెంచుకోవడానికి వారికి ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్టు తెలిపారు. రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్టు, డిస్కస్ త్రో, జావలిన్ త్రో తదితర విభాగాలపై విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్టు చెప్పారు.

ఈ ఉచిత శిక్షణ ఎర్రగడ్డ రాజీవ్ నగర్‌లోని జీటీఎస్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్టు తెలిపారు. కోచ్ అనిల్ కె.తాయ్యప్ప ఆధ్వర్యంలో ఈ ఉచిత శిక్షణ కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

హాస్యాస్పదంగా ఆరు గ్యారెంటీల అమలు

● సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



సుప్రభాత్ నగర్‌లో పద్మారావు గౌడ్‌తో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని

అమీర్‌పేట, మే 3(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల్లో ఐదు హామీలను అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం అమీర్‌పేట డివిజన్‌లో సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా సుప్రభాత్ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, అనంతరం బల్కంపేట ఎల్లమ్మను దర్శించుకున్నారు. బీజేజేఆర్ నగర్, రేణుకనగర్, బల్కంపేట, బీజేజేఆర్ నగర్-2లలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా తలసాని, పద్మారావుగౌడ్‌కు మంగళహారతులతో మహిళలు ఘన స్వాగతం పలికి శాలువలు కప్పి సన్మానించారు. పేద, మధ్య తరగతి ప్రజల పక్షాన నిలిచే బీఆర్ఎస్ పార్టీకే తమ సంపూర్ణ మద్దతు అని, కారు గుర్తుకు ఓటువేసి పద్మారావు గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే తలసాని, పద్మారావు గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలకు ఏం చేశామో వివరిస్తూ ఓట్లు అడిగే ధైర్యం తమకు ఉందని, ఈ విషయంపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులకు ఉందా అని వారు ప్రశ్నించారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు, బాల్‌రెడ్డి, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నర్సింహ, గులాబ్ సింగ్, లలితా గోపీలాల్ చౌహాన్, క్రిష్ణ కిరణ్ గౌడ్(కిట్టు) పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారానికి అడ్డుగా కాంగ్రెస్, బీజేపీ

ముషీరాబాద్: కాంగ్రెస్, బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు విసుగుచెందుతున్న ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ఓటుతో గుణపాఠం చెబుతారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. శుక్రవారం భోలక్‌పూర్ డివిజన్, ఇందిరానగర్‌లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో పలువురు బీఎస్పీ సీనియర్ నాయకులు ముఠా గోపాల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.



కార్యకర్తలకు అభివాదం చేస్తున్న దానం నాగేందర్, కార్పొరేటర్ పి విజయారెడ్డి



సమావేశంలో అజారుద్దీన్, బండ సూరి, నవీన్‌యాదవ్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, భవానీశంకర్ తదితరులు

మంగళసూత్రం విలువ మోదీకేం తెలుసు?

● సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్

బంజారాహిల్స్, మే 3(ఆంధ్రజ్యోతి): ఆడవారు పవిత్రంగా భావించే మంగళసూత్రం విలువ ప్రధాని మోదీకి ఏమి తెలుస్తుందని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ ఎద్దేవా వేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలు మంగళసూత్రాలు అమ్ముకోవాలని ప్రధాని చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని లేక్ వ్యూ బంజారాలో నిర్వహించిన ఖైరతాబాద్ డివిజన్ కార్యకర్తల సమ్మేళనానికి దానం నాగేందర్‌తో పాటు కార్పొరేటర్ పి.విజయారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. అబ్‌కి బార్ 400 అని ప్రధాని మోదీ పిలుపునిస్తున్నారని, ఇలా సీట్లు వస్తే చైనా, రష్యా ప్రధానుల మాదిరి రాబోయే 20సంవత్సరాలు తానే ప్రధానమంత్రిగా ఉండాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. కానీ ప్రజలు ఈ విషయం పసిగట్టి బీజేపీకి కాకుండా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపిస్తున్నారన్నారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాలకు చేయూతనందించేందుకు రిజర్వేషన్‌లు ఏర్పాటు చేస్తే వాటిని ఎత్తేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న వ్యక్తి సికింద్రాబాద్ పార్లమెంట్‌కు ఏం చేయలేదని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. ఇలాంటి వారికి బుద్ధి చెప్పేందుకే సీఎం రేవంత్‌రెడ్డి తన లాంటి ప్రజా నాయకుడికి టికెట్ ఇచ్చారని దానం పేర్కొన్నారు. అన్ని వర్గాల సమస్యలు తెలిసిన తనకు ఓటు వేసి గెలిస్తే అభివృద్ధికి పునాదులు వేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ పి.విజయారెడ్డి మాట్లాడుతూ ఖైరతాబాద్ అంటే కాం గ్రెస్ కంచుకోట అని రాబోయే ఎన్నికల్లో అందరూ ఐక్యమత్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నారికెళ్ల నరేష్, దన్‌రాజ్‌రాథోడ్, వంశీ పాల్గొన్నారు.

దానంను అధిక మెజార్టీతో గెలిపించాలి'

సనత్‌నగర్: సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు నరేష్ అన్నారు. శుక్రవారం సనత్‌నగర్‌లోని పలుకాలనీల్లో ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు మోషీన్ జహంగీర్, బషీర్ ఖాద్రి తదితరులు హాజరయ్యారు.



కార్యకర్తల సమస్యలను సానుకూలంగా వింటున్న దానం నాగేందర్

ప్రతీ ఓటరుకు కాంగ్రెస్ పథకాలను తెలియజేయాలి

యూసుఫ్‌గూడ: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించే దిశగా నాయకులు, కార్యకర్తలు నిరంతరంగా కృషి చేయాలని, ప్రతి ఇంటికి, ఓటరుకు కాంగ్రెస్ పథకాల గురంచి ప్రచారం చేయాలని టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ అజారుద్దీన్ సూచించారు. శుక్రవారం యూసుఫ్‌గూడ మహమూద్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ బూత్ కమిటీ సమావేశంలో ఆయన మట్లాడారు. రానున్న ఎన్నికల్లో అంతా ఐకమత్యంగా కృషి చేసి సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండ సూరి, కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, నాయకులు నవీన్‌యాదవ్, భవానీ శంకర్ పాల్గొన్నారు.

గోల్నాక: కాంగ్రెస్ పారీ అభ్యర్థి దానం నాగేందర్ విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం గోల్నాక డివిజన్‌లో ఆ పార్టీ నేతలు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను అందజేసి, దానం నాగేందర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు.

కవాడిగూడ: దానం నాగేందర్‌కు మద్దతుగా శుక్రవారం కవాడిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోతరాజు భాస్కర్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ ఏ బ్లాక్ అధ్యక్షుడు వీడీ కృష్ణ, నగర నాయకులు కవాడిగూడ బీమా మైదాన్‌నుంచి డీబీఆర్ మిల్‌వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



● యూసుఫ్‌గూడ వెంకటగిరి 181, 191 బూత్‌లలో మహిళలతో కలిసి ఇంటింటికీ వెళ్లి బొట్టు కార్యక్రమం నిర్వహించి సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్న బూత్ కో ఆర్డినేటర్లు బడుగు సతీష్, నగ్నూరు సందీప్, విజయ, పద్మ, శాంతి తదితరులు
- యూసుఫ్‌గూడ, మే 3(ఆంధ్రజ్యోతి)



● హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవిలతను శుక్రవారం మందిర ఫౌండర్ చైర్మన్ న్యూ జెర్సీ శివ విష్ణు, శంకర మంచి రఘు కుమార్, ఎర్రగడ్డ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు గూడూరి శ్రీధర్‌రెడ్డి, వేంపాటి వెంకట రవికుమార్, అద్దేపల్లి వెంకటలక్ష్మి వరప్రసాద్, నల్ల మల్లారెడ్డి కలిసి జ్ఞాపికను అందజేశారు. మాధవిలత గెలుపు కోసం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.
- ఎర్రగడ్డ, మే 3 (ఆంధ్రజ్యోతి)

బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా రాములు



యూసుఫ్‌గూడ, మే 3(ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడకు చెందిన కుమ్మరి సంఘం అధ్యక్షుడు ఎస్‌బీ రాములు బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జి వర్ధన్‌రెడ్డి, రాజస్థాన్ ఎమ్మెల్యే తారాచంద్, సెంట్రల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కిలారి మనోహర్, జూబ్లీహిల్స్ కన్వీనర్ కుంబాల గంగరాజు, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాసరావు శుక్రవారం రాములుకు నియామక పత్రం అందజేశారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మంటలు

● కాలిపోయిన కరెంట్ తీగలు



ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కాలిపోయిన తీగలను తొలగిస్తున్న సిబ్బంది

హైదరాబాద్ సిటీ, మే 3 (ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ బస్తీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కింద తీగలకు మంటలు అంటుకోవడంతో విద్యుత్ సరఫరాలో గంటన్నర పాటు అంతరాయం నెలకొంది. యూసుఫ్‌గూడ నుంచి ఆర్బీఐ క్వార్టర్స్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మంటలొచ్చి విద్యుత్ తీగలు, ప్రైవేట్ కేబుళ్లు పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేసి కాలిపోయిన తీగల స్థానంలో నూతన తీగలు వేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద చెత్త వేయొద్దని బంజారాహిల్స్ డీఈ నరేందర్ రెడ్డి స్థానికులకు సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్ కింద చెత్త ఉందని ఆ చెత్తలో సిగరేట్ వేయడంతో మంటలు వచ్చి తీగలు కాలిపోయినట్టు ప్రాథమికంగా గుర్తిం చినట్టు తెలిపారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోలేదని, కాలిపోయిన తీగలు తొలగించి అదే ట్రాన్స్‌ఫార్మర్‌తో విద్యుత్ సరఫరా పునరుద్ధరించినట్టు తెలిపారు. అమీర్‌పేట ఏడీఈ ప్రేమ్‌కుమార్, జూబ్లీహిల్స్ ఏడీఈ మల్లేశం విద్యుత్ సిబ్బందితో కాలిపోయిన విద్యుత్ తీగలు, ప్రైవేట్ తీగలు తొలగించి 4డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల పరిధిలో సరఫరా పునరుద్ధరించారు. విద్యుత్ స్తంభాలు, తీగల సమీపంలో బ్యానర్లు కట్టొద్దని స్థానికులకు అధికారులు సూచించారు.

ఆస్పత్రికి వెళ్లొచ్చేలోపు ఇంట్లో చోరీ

యూసుఫ్‌గూడ, మే 3 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యం బాగాలేదని ఆస్పత్రికి వెళ్లొచ్చేలోగా రూమ్‌లోని గొలుసు చోరీ అయింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గుంతకల్లుకు చెందిన ఎస్‌జీ కల్యాణి నగరంలోని ఎల్లారెడ్డిగూడలోని హాస్టల్‌లో ఉంటూ మెడికోగా విధులు నిర్వహిస్తోంది. గత నెల 29న అనారోగ్యం కారణాలవల్ల ఆస్పత్రిలో చేరి ఈనెల 1న హాస్టల్‌కు వచ్చింది. హాస్టల్‌లోని తన అల్మారాలో ఉండాల్సిన 12తులాల బంగారు గొలుసు కనిపించలేదు. ఎన్నిసార్లు అడిగినా తమకు తెలియదంటున్నారు. దీంతో తమ రూమ్ మేట్లు తేజశ్రీ, స్వాతిపై అనుమానం ఉన్నట్టు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తలుపు తెరచి నిద్రపోతే.. దోచేశారు

యూసుఫ్‌గూడ, మే 3 (ఆంధ్రజ్యోతి): తలుపు తెరచి నిద్రపోవడంతో గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి నగదు, నగలు దోచుకుపోయారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రెహ్మత్‌నగర్‌కు చెందిన కైలాష్ చంద్ర టైల్స్ కాంట్రాక్టర్‌గా పని చేస్తుంటాడు. గత నెల 27న తలుపులు తెరచి ఇంట్లో నిద్రపోయాడు. మరుసటి రోజు నిద్ర లేచేసరికి ఇంట్లో ఉండాల్సిన 3 తులాల బంగారు మంగళసూత్రం, రూ. 14వేలు కనిపించలేదు. మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ప్రకాశ్‌నగర్ వాటర్ వర్క్స్ అండ్ సివరేజీ కార్యాలయం వద్ద కొద్ది రోజులుగా నిత్యం రహదారిపై మురుగు నీరు పారుతోంది. ఈ సమస్యను సివరేజీ అధికారులు పట్టించుకోవడంలేదు. తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- బేగంపేట, మే 3 (ఆంధ్రజ్యోతి)

నాల్గవ తరగతి ఉద్యోగులకు న్యాయం చేయాలి

● తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం



మాట్లాడుతున్న ఉద్యోగుల కేంద్ర సంఘం ప్రతినిధులు

బర్కత్‌పుర, మే 3(ఆంధ్రజ్యోతి): వేతన సవరణలో నాల్గవ తరగతి ఉద్యోగులకు న్యాయం చేయాలని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ కోరారు. శుక్రవారం రాష్ట్ర వేతన సవరణ సంఘం చైర్మన్ శివ శంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ శాఖల్లో పార్ట్‌టైమ్, డైలీ వేజెస్, ఎన్ఎంఆర్‌లుగా 30 ఏళ్లుగా పనిచేస్తున్నప్పటికీ తక్కువ వేతనం ఇస్తున్నారని కనీస వేతనం రూ. 35 వేలు ఇవ్వాలని కోరారు. పదేళ్లుగా యూనిఫామ్ ఇవ్వడం లేదని, ఐదు ఇంక్రిమెంట్లను ఏడుకు పెంచాలని కోరారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌ను కొంగరకలాన్‌కు మార్చడం వల్ల 15 శాతం హెచ్ఆర్ఏ ఇస్తున్నారని, దీనినికొత్త పీఆర్‌సీలో 30శాతానికి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఖాదర్‌బిన్ హాస్సేన్, పి.రాజేందర్, కృష్ణవేణి, భరత్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

రాంనగర్, మే 3 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతీ, యువకుల కోసం పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ (గ్రీన్‌లాండ్స్) సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధులు డాక్టర్. విజయలక్ష్మి, గురుసెవార్, విద్యాభూషన్‌లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిప్లొమా అర్హతతో ఎస్ఎంటీ ఆపరేటర్స్, ప్రొడక్షన్ ఆపరేటర్స్ 150 ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, వీరికి వేతనం నెలకు రూ.16వేలు ఉంటుందని తెలిపారు. ఐటీఐ అర్హతతో ఎస్ఎంటీ ఆపరేటర్స్, ప్రొడక్షన్ ఆపరేటర్స్ 220 ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, వీరికి వేతనం నెలకు రూ. 15 వేలు ఉంటుందని తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్ అర్హతతో ఎస్ఎంటీ ఆపరేటర్స్‌కు 180ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, వీరికి నెలకు రూ. 14వేలు ఉంటుందని తెలిపారు. ఈ ఉద్యోగాలకు యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని గరిష్ట వయో పరిమితి 33 సంవత్సరాల వయసు, ఆసక్తి గలవారు ఈనెల 8వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 9542433427, 9515658033 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నేడు ఇందిరాపార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ ధర్నా



అత్యవసర సమావేశంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు

పద్మారావునగర్, మే 3 (ఆంధ్రజ్యోతి): పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించకుండా చేసిన అవమానాన్ని నిరసిస్తూ ఈనెల 4వ తేదీన ఇందిరా పార్క్ వద్ద మాదిగల మహాధర్నా నిర్వహించనున్నట్టు ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు టీవీ నరసింహ మాదిగ పేర్కొన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని కమ్యూనిటీ హాల్‌లో ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా కార్యవర్గం శుక్రవారం సాయంత్రం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ జాబితాలో నుంచి మాదిగలను తొలగించినట్టుగా కాంగ్రెస్ పార్టీ అవమానపరచిందన్నారు.

దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూర్తి బాధ్యత వహించాలన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాలో ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు హాజరవుతారని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుంచి మాదిగలు పెద్దఎత్తున తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు పాల్గొన్నారు.

రూ.5.89 లక్షల నగదు స్వాధీనం!

చాదర్‌ఘట్, మే 3 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు నిర్వహిస్తోన్న తనిఖీల్లో రూ.5.89 లక్షల నగదు పట్టుబడింది. మలక్‌పేట పోలీసులు శుక్రవారం తనిఖీలు నిర్వహిస్తుండగా నగదు తీసుకెళ్తోన్న ఓ వాహనం గుర్తించారు. ఏటీఎంలో నగదు జమ చేసేందుకు వెళ్తున్నామని వాహనంలో ఉన్న వ్యక్తులు చెప్పినా.. సరైనపత్రాలు లేకపోవడంతో ఆ మొత్తం స్వాధీనం చేసుకొని ఎన్నికల అధికారులకు అప్పగించారు.

వ్యక్తి అదృశ్యం

కొత్తపేట, మే 3 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి తిరిగి రాని సంఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజ్యలక్ష్మి కాలనీలో పోడెం రవితేజ(33) భార్య స్వప్నతో కలిసి ఉంటున్నాడు. ఈనెల 2వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిన రవితేజ తిరిగి రాలేదు. దాంతో అతడి భార్య స్వప్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న నాగోల్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా ముఠా రాహుల్

చాంద్రాయణగుట్ట: యూత్ కాంగ్రెస్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా గౌలిపురాకు చెందిన ముఠా రాహుల్ నియమితులయ్యారు. శుక్రవారం జిల్లా అధ్యక్షుడు మోత రోహిత్ ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సీఎం రేవంత్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జాతీయ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



ట్రోఫీలతో క్రీడాకారులు

చెస్ చాంప్ సమర్థ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ర్యాంకింగ్ చెస్ చాంపియన్‌షిప్ బాలుర అండర్-15 విభాగంలో శ్రీ సమర్థ్ విజేతగా నిలిచాడు. ఎల్బీ స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో సమర్థ్ ఐదు రౌండ్లు ముగిసేసరికి నాలుగు పాయింట్లతో అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. బాలికల అండర్-15 విభాగంలో శ్రేష్ఠశ్రీ ట్రోఫీ కైవసం చేసుకుంది. రాష్ట్ర చెస్ సంఘం అధ్యక్షుడు కేఎస్ ప్రసాద్, విజేతలకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.



క్రీడాకారులను అభినందిస్తున్న లక్ష్మణ్‌రెడ్డి

బ్యాడ్మింటన్‌లో ప్రణయ్, అలీషాకు స్వర్ణాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఎంఎల్ఆర్ఐటీ షట్లర్లు ప్రణయ్, అలీషా నాయక్ సత్తా చాటారు. బెంగుళూరులో జరిగిన ఈ పోటీల్లో అండర్-19 సింగిల్స్‌లో ప్రణయ్, అలీషా విజేతలుగా నిలిచి, స్వర్ణ పతకాలు కైవసం చేసుకున్నారు. ఎంఎల్ఆర్ఐటీ విద్యాసంస్థల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, కోచ్ భాస్కర్‌బాబు, ప్రణయ్, అలీషాను అభినందించారు.

రేపు త్రోబాల్ సెలెక్షన్స్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రాష్ట్ర స్థాయి త్రోబాల్ సెలెక్షన్ ట్రయల్స్‌ను ఆదివారం నిర్వహించనున్నట్టు తెలంగాణ త్రోబాల్ సంఘం తెలిపింది. ఉదయం 9 గంటల నుంచి సోమాజిగూడలోని విల్లా మేరీ డిగ్రీ కళాశాలలో ఈ ట్ర యల్స్‌ను నిర్వహించనున్నారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారిని ఈనెల 28నుంచి పటియాలలో జరగనున్న జాతీయ సబ్ జూనియర్ త్రోబాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే తెలంగాణ జట్లకు ఎంపిక చేయనున్నారు. ట్ర యల్స్‌లో పాల్గొనే వారి వయసు 15 ఏళ్లలోపు ఉండాలి. బాలబాలికలకు విడివిడిగా సెలెక్షన్స్ నిర్వహిస్తారు. వివరాల కోసం ఈ ఫోన్ నెంబర్ (99487 77102)కు కాల్ చేసి తెలుసుకోవచ్చు.

జూపార్కులో సమ్మర్ క్యాంపు

మదీన, మే 3 (ఆంధ్రజ్యోతి): నగరంలోని జవహర్‌లాల్ నెహ్రూ జూలాజికల్ పార్కులో సమ్మర్ క్యాంపు ప్రారంభమైనది. శుక్రవారం బయోస్కోప్ హాల్‌లో జరిగిన సమ్మర్ క్యాంపును క్యూరేటర్ డాక్టర్ సునీల్ ఎస్.హిరెమత్ ప్రారంభించారు. మొదటి రోజు 4వ తరగతి నుంచి 10 తరగతి చదువుతున్న వివిధ పాఠశాలలకు చెందిన 9 విద్యార్థులు పాల్గొన్నారు. సమ్మర్ క్యాంపు జూన్ 30వరకు కొనసాగుతుందని జూ అధికారులు తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 1,000 ఉంటుందన్నారు. వివరాలకు 77949 33880 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

సమస్యలపై పీఆర్‌సీ కమిషన్‌తో భేటీ

ఖైరతాబాద్, మే 3(ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్లుగా జీహెచ్ఎంసీ ఉద్యోగులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను భాగ్యనగర్ మున్సిపల్ జీహెచ్ఎంసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో పీఆర్‌సీ రెండో కమిషన్ ముందుంచారు. సంఘం నివేదన మేరకు కమిషన్ సమయం ఇవ్వగా యూనియన్ నేతలు అశ్రఫ్, శ్రీధర్ దాదాపు 18 సమస్యలను విన్నవించారు. సంపాదించిన సెలవులను 300 రోజుల నుంచి 390 రోజులకు పెంచాలని, క్లాస్ 4 ఉద్యోగులకు ఇచ్చే శానిటేషన్ అలవెన్స్ 200 నుంచి 750 వరకు పెంచాలని కోరారు. స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లను 5 నుంచి 10కి పెంచాలని, స్పెషల్ ఇంక్రిమెంట్లను 5.10.15. 20.25 సంవత్సరాలకు ఇవ్వాలని కోరారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కనీస వేతనం 35 వేలకు పెచాలని, 2004, సెప్టెంబర్ తరువాత నియామకమైన ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. తమ సమస్యలపై కమిషన్ చైర్మన్ శివశంకర్, సభ్యులు సానుకూలంగా స్పందించి తప్పకుండా విచారిస్తామని చెప్పినట్టు తెలిపారు.

'రాజ్యాంగేతర నియంతృత్వాన్ని ఓడించాలి'

రాంనగర్, మే 3(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగేతర నియంతృత్వాన్ని ఓడించాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన నయవంచన పదేళ్ల నిరంకుశ పాలన, పది దారుణ మోసాలు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన తెలకపల్లి రవి మాట్లాడుతూ నియంతృత్వం చేస్తున్న మోదీ పాలన విధ్వంసంగా ఉందన్నారు. బీజేపీ దేశ ప్రజలను మతం, ప్రాంతం విభజన తీసుకు వచ్చి వారి హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఎస్‌వీకే ట్రస్ట్ ప్రతినిధి వినయ్‌కుమార్, కె.ఆనందాచారి పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364

దానం నాగేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి

● సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్ కుమార్

తార్నాక, మే 3 (ఆంధ్రజ్యోతి): వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి దానం నాగేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్ అన్నారు. శుక్రవారం ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో లాలాపేట్‌లోని నఫీజ్ గార్డెన్‌లో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బూత్ స్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనేవిధంగా ఇంటింటికీ వెళ్లి ఓటర్లను చైతన్యపరచడంతో పాటు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేవిధంగా కృషి చేయాలని ఆ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్‌నాథ్‌గౌడ్, ఆదం సృజన్‌కుమార్, సందీప్, జలంధర్‌రెడ్డి, అనిల్‌కుమార్, వాహీద్ ఉద్దీన్, రవి, కొండల్, కిషోర్, జైరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్ కుమార్ తదితరులు


కవాడిగూడ బీమా మైదాన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కవాడిగూడ కాంగ్రెస్ పార్టీనేతలు

దానంను గెలిపించండి..

సనత్‌నగర్ : కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్‌ను మీ అమూల్యమైన ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలని సనత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్ కోరారు. శుక్రవారం సనత్‌నగర్‌లోని పలుకాలనీల్లో ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు.


కార్యకర్తల సమస్యలను సానుకూలంగా వింటున్న దానం నాగేందర్

కవాడిగూడలో కాంగ్రెస్ నేతల ప్రచారం

కవాడిగూడ : కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ఇంటింటికీ వివరిస్తూ సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా శుక్రవారం కవాడిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోతరాజు బాస్కర్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ ఎ బ్లాక్ అధ్యక్షుడు వీడీ. కృష్ణ, నగర నాయకులు పి.లక్ష్మణ్. సూర్యచంద్రశేఖర్, అంజయ్య గౌడ్‌తో పాటు పార్టీ నేతలు కవాడిగూడ బీమా మైదాన్‌నుంచి డీబీఆర్ మిల్‌వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

గాంధీనగర్ డివిజన్‌లో..

చిక్కడపల్లి : సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా ఆ పార్టీ నాయకులు గాంధీనగర్ డివిజన్‌లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభిషేక్ కెన్నడీ పర్యవేక్షణలో కంటెస్టెడ్ కార్పొరేటర్ గుర్రచంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో భాగంగా పార్టీ ఎన్నికల కరపత్రాలను ఓటర్లకు ఇచ్చి ఈనెల 13న జరిగే ఎన్నికల్లో చేతిగుర్తుపై ఓటు వేసి నాగేందర్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సంజయ్‌నగర్, జనప్రియ, రైజింగ్ లిరిక్స్, కదమ్ టవర్స్, మెహతా టవర్స్ బ్లూబెల్స్ అపార్ట్‌మెంట్‌లలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మధుమతి, జయ, భాస్కర్ రెడ్డి, భాను, జయేందర్‌బాబు, జగదీష్, నర్సింగ్, సుబ్బారావు, లావణ్య, శ్రీనివాస్‌రెడ్డి, కెనడీరాజు, డీకే శ్రీనివాస్, శీలం సత్యనారాయణ, దినేష్, యాదగిరిగౌడ్, బబ్లుపాల్గొన్నారు.


దానం నాగేందర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గోల్నాక డివిజన్‌లో..

గోల్నాక : కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి దానం నాగేందర్ విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం గోల్నాక డివిజన్‌లోని పలు ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలైన ఆరుగ్యారంటీలను అమలు చేస్తూ మార్పుతో కూడిన ప్రజాపాలనను కొనసాగిస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున గ్యారంటీలను వివరించడంతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే గ్యారంటీలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను అందజేస్తూ ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించాని నేతలు ప్రజలను కోరారు. జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు, పీసీసీ ప్రధానకార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, మాజీ కార్పొరేటర్లు పుల్ల నారాయణస్వామి, పులిజగన్, పార్టీ నాయకులు పి.రాంమోహన్‌రావు, గరిగంటి రమేష్ పాల్గొన్నారు.

ఐదు హామీలు అమలు చేశామని చెప్పడం హాస్యాస్పదం

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

అమీర్‌పేట, మే 3 (ఆంధ్రజ్యోతి): శాసనసభ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలలో 5 హామీలను అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మాజీ మంత్రి, సనత్‌నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం అమీర్‌పేట డివిజన్‌లో సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా సుప్రభాత్ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం బల్కంపేట ఎల్లమ్మను దర్శించుకున్నారు. ఇక్కడ నుంచి బీజేజేఆర్ నగర్, రేణుకనగర్, బల్కంపేట, బీజేజేఆర్ నగర్-2లలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు, బాల్‌రెడ్డి, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింహ, గులాబ్ సింగ్, లలితా గోపిలాల్ చౌహాన్, క్రిష్ణ కిరణ్ గౌడ్(కిట్టు) తదితరులు పాల్గొన్నారు.


సుప్రభాత్ నగర్‌లో పద్మారావు గౌడ్‌తో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని


బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ నేతలు కే.ఎల్.సత్యనారాయణ, భాస్కర్‌లకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులు

ముషీరాబాద్ : కాంగ్రెస్, బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు విసుగుచెందుతున్న ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ఓటు హక్కుతో తగిన గుణపాఠం చెబుతారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శుక్రవారం భోలక్‌పూర్ డివిజన్‌లోని ఇందిరానగర్‌లో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో బీఎస్పీకి చెందిన సీనియర్ నాయకులు కె.ఎల్.సత్యనారాయణ, భాస్కర్, వెంకటరమణ, చుక్కా బాలనర్సింహ, నర్సింగ్‌రావు తదితరులు ఎమ్మెల్యే ముఠాగోపాల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ యువజన కమిటీ సీనియర్ నాయకుడు ముఠా జైసింహ, పార్టీసీనియర్ నాయకులు రెబ్బరామారావు, బింగి నవీన్, మైనార్టీ కమిటీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధన బేఖాతర్

బీఆర్ఎస్ నేతపై కేసు నమోదు

అడ్డగుట్ట, మే 3 (ఆంధ్రజ్యోతి) : తుకారాంగేట్‌లో శుక్రవారం రాత్రి నిర్వహించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ రోడ్ షో కార్యక్రమంలో భాగంగా అడ్డగుట్ట డివిజన్‌లో జెండాలకు ఎన్నికల నిబంధనల ప్రింటెడ్ కోడ్ లేకపోవడంతో అడ్డగుట్ట డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నేత రాజేందర్‌పై తుకారాంగేట్ పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్ షోలో ఏర్పాటు చేసిన ప్రతి జెండాలు, ఫ్లాగ్‌లపై ఎన్నికల సందేశాలపై ప్రింటెడ్ లేకపోవడంతో గుర్తించిన తుకారాంగేట్ పోలీసులు ఇతనిపై కేసు నమోదు చేసినట్లు తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ సీఐ అంబటి అంజనేయులు తెలిపారు.

కార్యకర్తలే పార్టీకి బలం, బలగం

● మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

నేరేడ్‌మెట్, మే 3 (ఆంధ్రజ్యోతి) : కార్యకర్తలే పార్టీకి బలం, బలగం అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హాజరై కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరూ కలిసికట్టుగా ఉండి కష్టపడి పనిచేసి కేసీఆర్ అడుగు జాడల్లో నడుస్తూ బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎంబీసీ చైర్మన్ మల్కాజిగిరి నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జి నందికంటి శ్రీధర్, స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి, రావుల అంజయ్య, కరంచంద్, జీ.కే.హనుమంతరావు, మధుసూధన్‌రెడ్డి, రమేష్, విక్రమ్, వసంత్, నవీన్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి


అల్వాల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి

అల్వాల్ : మల్కాజిగిరి లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా శుక్రవారం అల్వాల్ డివిజన్ లో ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు.

ఓల్డుబోయినపల్లిలో... బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దత్తుగా ఓల్డుబోయినపల్లి డివిజన్ పరిధి కోయబస్తీలో కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మాయాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు. కోయబస్తీ చాముండేశ్వరీ ఆలయం వద్దనుంచి మొదలైన ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ నర్సింహ్మాయాదవ్ గడప గడపకు వెళ్లి బీఆర్ఎస్ కరపత్రాలు పంచుతూ కారుగుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని ఎంపిగా గెలిపించాలని డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డివిజన్ సీనియర్ నాయకులు కర్రెజంగయ్య, మక్కల నర్సింగ్‌రావు, గడ్డం నర్సింహ్మా, హరినాథ్, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, మీరాజ్ పాల్గొన్నారు.

దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం


జవహర్‌నగర్‌లోని మార్వాడిలైన్‌లో ప్రచారంలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి జమున


కాప్రాలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి


బీజేపీ కరపత్రం అందిస్తున్న కార్పొరేటర్ చేతనా హరీష్

జవహర్‌నగర్, మే 3 (ఆంధ్రజ్యోతి): మన దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి జమున అన్నారు. శుక్రవారం జవహర్‌నగర్‌లోని మార్వాడిలైన్‌లో మేడ్చల్ జిల్లా మహిళామోర్చా కార్యదర్శి లిఖితాయాదవ్ నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈటల జమున హాజరై బీజేపీ అందిస్తున్న కేంద్ర పథకాలను వివరించారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే ధ్యేయంగా బీజేపీ పాలన సాగిస్తుందన్నారు. ముచ్చటగా మూడోసారి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మల్కాజిగిరి లోక్‌సభ ఎన్నికల్లో ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ బీజేపీ అధ్యక్షుడు కమల్, మాజీ అధ్యక్షుడు మహేందర్‌యాదవ్, మహిళా నాయకులు లక్ష్మీరెడ్డి, రాజేశ్వరీ, లతా, నాయకులు సంతోష్‌గుప్తా, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గెలిపించుకుంటాం

కుషాయిగూడ, మే 3 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా శుక్రవారం కాప్రా డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గాంధీనగర్, శ్రీరామ్‌నగర్, బాలాజీ ఎన్‌క్లేవ్‌లో పాదయాత్ర చేస్తూ కమలం గుర్తుపై ఓటు వేసి బీజేపీని గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఏ.వినోద్ కుమార్, నాగరాజ్ గుప్త, ఎస్. రాజు, వి.మల్లేష్, అరుణ జ్యోతి, పద్మలత, సుభాషిణి, సిహెచ్. కుమారి, వి.అశోక్, బి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఈటలకు మద్దతుగా కార్పొరేటర్ చేతన ప్రచారం

రామంతాపూర్, మే 3 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బీజేపీ మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా హబ్సిగూడ డివిజన్ పరిధిలోని మహేశ్వరినగర్, గాంధీ గిరిజన బస్తీల్లో కార్పొరేటర్ చేతనా హరీష్ ప్రచారం చేశారు. బీజేపీ హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు హరీష్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి కమలం గుర్తుపై ఓటును వేసి ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అన్నివర్గాల అభ్యున్నతికి పాటుపడతా

● బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత

సికింద్రాబాద్, మే 3(ఆంధ్రజ్యోతి): తనకు ఓటు వేసి గెలిపిస్తే తన తండ్రి సాయన్న మాదిరిగానే అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటు పడుతూ, మంచి పేరు సంపాదిస్తానని దివంగత శాసనసభ్యుడు సాయన్న కుమార్తె, కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత విజ్ఞప్తి చేశారు. 2వ వార్డు రసూల్‌పురా సిల్వర్ కంపౌండ్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయంలో బోయినపల్లి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక మహిళలు ఆమెకు మంగళారతులతో ఘన స్వాగతం పలికారు.


ఎన్నికల ప్రచారంలో నివేదిత


బోయినపల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, రావుల శ్రీధర్‌రెడ్డి, నివేదిత

7వ వార్డులో ప్రచారం

తిరుమలగిరి: 7వ వార్డ్‌లో కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత 7వ వార్డ్ మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్‌కుమార్, ప్యారసాని భాగ్యశ్రీల ఆధ్వర్యంలో స్నేహ సెంటినరీ కాలనీ. తదితర ప్రాంతాల్లో వాడవాడలా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జై బీఆర్ఎస్, జై నివేదిత, కారు గుర్తుకే మన ఓటు అంటూ నినాదాలు చేశారు. నివేదిత సాయన్నకు జనం సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులపాలు చేశారు

● మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తిరుమలగిరి, మే 3 (ఆంధ్రజ్యోతి): ధనిక రాష్ట్రాన్ని మాజీ సీఎం కేసీఆర్ అప్పుల పాలు చేశాడని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం బొల్లారంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీగణేష్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ధనిక రాష్ట్రాన్ని పేద రాష్ట్రంగా మార్చి ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి, లక్ష కోట్లు సంపాదించుకున్నారు మాజీ సీఎం కేసీఆర్ అని ఆరోపించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 17లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వకుండా పేద వర్గాలను మోసం చేశారని విమర్శించారు. తన కూతురును జైలు నుంచి విడిపించుకోవడానికి తెలంగాణ రాష్ట్రాన్ని ఢిల్లీ సుల్తానులకు తాకట్టు పెట్టారు అన్నారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలు తమ రక్తాన్ని చిందించారు అని గుర్తు చేశారు. భారత దేశం అభివృద్ధి కోసం సోనియా గాంధీ చిన్న పిల్లలా చూసుకుంటూ దేశం అభివృద్ధి కోసం ప్రయత్నం చేసింది. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. బీజేపి పార్టీ మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా ప్రధాన మంత్రి నెరవేర్చలేదు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సీ పట్నం మహేందర్‌రెడ్డి, మైనంపల్లి హన్మంతరావు, వెన్నెల, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కదీరవన్, కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి అమరేందర్‌రెడ్డి, కార్యదర్శి నరసింహన్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరవింద్, వెన్నెల, అమరేందర్‌రెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.


బొల్లారంలో మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

మతాలను అడ్డం పెట్టుకుని లబ్ధి పొందాలనుకునే

పార్టీలకు గుణపాఠం చెప్పాలి

తెలంగాణ బీజేపీ ధార్మిక పరిషత్ కన్వీనర్ అన్నావఝ్ఝల సూర్యప్రకాష్



తార్నాక, మే 3 (ఆంధ్రజ్యోతి) : మతాలను అడ్డం పెట్టుకుని రాజకీయంగా లబ్ధి పొందాడానికి కుట్రలు చేస్తున్న రాజకీయ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని తెలంగాణ బీజేపీ ధార్మిక పరిషత్ కన్వీనర్ అన్నావఝ్ఝల సూర్యప్రకాష్ అన్నారు. శుక్రవారం తార్నాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కొన్ని రాజకీయ పార్టీలు జైశ్రీరామ్ అనే పదం ఒక పార్టీ ముద్రగా బహిరంగ సభల్లో వంగ్యంగా ప్రచారం చేయాడాన్ని తీవ్రంగా ఖండించారు. భగవంతుని నామాన్ని తమ స్వార్థరాజకీయ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేసి మతాల వారిగా విడదీసి ప్రజల్లో విద్వేశాలు సృష్టించే పార్టీలకు ఎన్నికల్లో బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు.

సమర్థవంతమైన పాలనకు సిద్ధంగా ఉండాలి

● మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి


అడ్డగుట్ట, మే 3 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా కిషన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ సీనియర్ నాయకురాలు, మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి అన్నారు. శుక్రవారం అడ్డగుట్టలో బీజేపీ నాయకులతో కలిసి కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు దేశ ప్రధాని నరేంద్ర మోదీ సమర్థవంతమైన పాలనకు ఎన్నికల్లో మరోసారి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉండాలన్నారు. సికింద్రాబాద్ బీజేపీ ఎంపీ కిషన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటేష్, శ్రీధర్ రెడ్డిలు పాల్గొన్నారు.

పద్మారావునగర్ : బన్సిలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని ఐడీహెచ్ కాలనీ, బోయగూడలో సికింద్రాబాద్ నియోజనవర్గ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డికి మద్దతుగా బీజేపీ నాయకులు అంగముత్తు శ్రీనివాస్ పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ...కిషన్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అనిత, సునీత, శిరీశ, జ్యోతి, కనకమ్మ, మీన, సంగీత, ఉపేంద్ర, రజిత, శ్రీలతలు పాల్గొన్నారు.

బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని బండమైసమ్మనగర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఎంఆర్‌పీఎస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి కోడూరు కుమార్‌బాబు మాదిగ బీజేపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. రాజాజీ పెరియార్, ఈస్తర్, ఈరయ్య, గోపి, నరేందర్, సుచంద్ర, గుంటి కృష్ణ మాదిగ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


అడ్డగుట్ట కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి


ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు


అత్యవసర సమావేశంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు

నేడు ఎమ్మార్పీఎస్ ధర్నా

పద్మారావునగర్, మే 3 (ఆంధ్రజ్యోతి): రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క సీటు కేటాయించకుండా చేసిన అవమానాన్ని నిరసిస్తూ 4వ తేదీ శనివారం ఇందిరా పార్క్ వద్ద మాదిగల మహాధర్నా నిర్వహిస్తున్నామని ఎంఆర్‌పీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు టీవీ నరసింహ మాదిగ పేర్కొన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని కమ్యూనిటీ హాలులో ఎంఆర్‌పీఎస్ హైదరాబాద్ జిల్లా కార్యవర్గం శుక్రవారం సాయంత్రం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ జాబితాలో నుంచి మాదిగలను తొలగించినట్లుగా కాంగ్రెస్ పార్టీ అవమానపరచిందని అన్నారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూర్తి బాధ్యతవహించాలన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాదర్నాలో ఎంఆర్‌పిఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు హాజరవుతారని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుండి మాదిగలు పెద్దఎత్తున తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ..

కార్పొరేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి


దీపక్ జాన్‌తో సంస్థ ప్రతినిధులు

రెజిమెంటల్‌బజార్, మే 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా క్రైస్తవుల అభివృ కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు, ఉపాధి పథకాల ద్వారా చేయూత అందిస్తుందని ఆ సంస్థ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ అమృతవాణిలో ఎలోహీమ్ హీలింగ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన వేకేషన్ బైబిల్ స్టడీ (వీబీఎస్) ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...క్రైస్తవుల సంక్షేమం కోసం కార్పొరేషన్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మినిస్ట్రీస్ ఫౌండర్ అంటోని పాట్రిక్ మాట్లాడుతూ..ప్రైమరీ నుండి డిగ్రీ విద్యార్థులకు బైబిల్ స్టడీతో పాటు ఆటలు, పాటలు, డ్రాయింగ్, గేమ్స్, పప్పెట్ షోలలో శిక్షణ అందించినట్లు తెలిపారు. చిన్నవయస్సు నుంచి సన్మార్గంలో నడవడానికి శిక్షణ దోహదపడుతుందని అన్నారు. అనంతరం చైర్మన్ శిక్షణ పొందిన చిన్నారులకు బ్యాగులు పంపిణీ చేశారు.

ఆస్పత్రికి వెళ్లొచ్చేలోపు ఇంట్లో చోరీ

యూసుఫ్‌గూడ, మే 3 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యం బాగా లేదని ఆస్పత్రికి వెళ్లొచ్చేలోగా రూమ్‌లోని గొలుసు చోరీ అయింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... గుంతకల్లుకు చెందిన ఎస్‌జీ కల్యాణి నగరంలోని ఎల్లారెడ్డిగూడలోని హాస్టల్‌లో ఉంటూ మెడికోగా విధులు నిర్వహిస్తోంది. గత నెల 29న అనారోగ్యం కారణాలవల్ల ఆస్పత్రిలో చేరి ఈనెల 1న హాస్టల్‌కు వచ్చింది. హాస్టల్‌లోని తన అల్మారాలో ఉండాల్సిన 12తులాల బంగారు గొలుసు కనిపించలేదు. ఎన్నిసార్లు అడిగినా తమకు తెలియదంటున్నారు. దీంతో తమ రూమ్ మేట్లు తేజశ్రీ, స్వాతిపై అనుమానం ఉన్నట్టు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364